ఆలయ గోపుర నిర్మాణానికి పూజ


ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

మల్లాపూర్: మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద ఉన్న శ్రీభ్రమరాంబ కేతమ్మ, మల్లికార్జున స్వామి(మల్లన్న) దేవాలయం ఆలయ 21 ఫీట్ల గోపురానికి సోమవారం పూజ నిర్వహించారు. పూజకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి, బీఆర్ఎస్ నేత చామకూర భద్రారెడ్డి, కాంగ్రెస్ నేత తోట కూర జంగయ్య యాదవ్, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, ఆలయ కమిటీ అధ్యక్షుడు అల్లాడి కృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

శివాలయ నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజలో మేయర్ బుచ్చిరెడ్డి

బోడుప్పల్: కేశవనగర్ కాలనీలో నూతనంగా శివాలయం నిర్మించేందుకు బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి సోమవారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికుల కోరిక మేరకు ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. సమాజంలో ప్రతిఒక్కరూ దైవ చింతన కలిగి ప్రశాంత వాతావరణంలో జీవించాలన్నారు. కార్యక్రమంలో పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్లు సామల పవన్‌రెడ్డి, చీరాల నర్సింహ, నేతలు కాటపల్లి రాంచంద్రారెడ్డి, కొత్త చక్రపాణిగౌడ్, జక్క జయరాములు, సత్యంరెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించండి


ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్‌తో మేడ్చల్-మల్కాజిగిరి కల్లుగీత కార్మిక సంఘం నాయకులు

గౌతంనగర్: కల్లుగీత కార్మికుల సంక్షేమానికి చొరవ చూపాలని కల్లుగీత కార్మిక సంఘం మేడ్చల్ జిల్లా నేతలు అన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్‌కుమార్‌ను సోమవారం వారు మౌలాలిలోని ఎక్సైజ్ కార్యాలయంలో కలిశారు. కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట నర్సయ్య, కార్యదర్శి కప్పల లింగంగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు అంబాల శ్రీనివాస్‌గౌడ్, కోశాధికారి సట్ల ప్రభాకర్‌గౌడ్, మల్కాజిగిరి మండల అధ్యక్షుడు వేణుగోపాల్‌గౌడ్ ఉన్నారు.

తెలంగాణ బాడీ బిల్డింగ్ అసోషియేషన్ కార్యవర్గం



అల్వాల్: తెలంగాణ బాడీ బిల్డింగ్ అండ్ ఫిట్‌నెస్ అసోషియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులు జేఎస్.గోపాలకృష్ణనాయుడు, ఉపాధ్యక్షులు వై.గౌడేందర్, సుదర్మాన్, ఎకే. మధు, సూరజ్‌సింగ్, ప్రధాన కార్యదర్శిగా షంషేర్ సింగ్, కోశాధికారిగా గంగాధర్, జాయింట్ సెక్రటరీ శంకర్‌రెడ్డి, జీ.వి.అభిషేక్, ప్రసాద్ కొండా, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.సురేష్, రహీమ్ ఖాన్, కే.ముకేష్ నియమితుయ్యారు.

ప్రజావాణిలో సమస్యల వెల్లువ


అల్వాల్ ఉపకమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తూ..

అల్వాల్: అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పలు సమస్యలపై దరఖాస్తులను స్వీకరించినట్లు ఉపకమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సర్కిల్ పరిధిలోని గంగ ఎన్‌క్లేవ్ కాలనీ వారు పార్కు అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పర్చాలని, అల్వాల్‌లో ఉన్న జేఏసీ ప్రాంగణంలో వాటర్ క్యాంపునకు మంచినీటి ట్యాంకరు ద్వారా నిత్యం నీటి సరఫరా చేయాలని జేఏసీ నాయకులు సురేందర్‌రెడ్డి ఉపకమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, సురేష్, రెహమాన్, విష్ణు తదితరులు ఉన్నారు.

26న ఉచిత ఉపనయన మహోత్సవం

మల్కాజిగిరి: సామూహిక ఉచిత ఉపనయన మహోత్సవం 26వ తేదీ ఆనంద్‌బాగ్‌లోని కనకరాజు తోట(శంకర మఠం)లో నిర్వహిస్తున్నామని త్రిశక్తి సేవా సమితి అధ్యక్షురాలు ఎం.సూర్యకుమారి తెలిపారు. ఆసక్తి ఉన్న వారు పేర్లు నమోదు చేసుకోవాలని, వివరాలకు ఫోన్: 99893 11915.

ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

సాక్షి, మేడ్చల్ జిల్లా: ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను ప్రత్యేక శ్రద్ధతో సత్వరమే పరిష్కరించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. ఎప్పటి ఫిర్యాదులను అప్పుడే పరిష్కరిస్తే పని సులభమవుతుందని సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు 184 అర్జీలను కలెక్టర్‌తో సహా సంబంధిత జిల్లా అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ హరిప్రియ, వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

వీరత్వానికి ప్రతీక.. స్ఫూర్తి ప్రదాత.. ఛత్రపతి శివాజీ

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి


రామంతాపూర్‌లో శివాజీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే తదితరులు


చెంగిచర్లలో నిర్వహించిన ర్యాలీలో కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి వజ్రేష్‌యాదవ్ తదితరులు

రామంతాపూర్: శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని ప్రధాన రహదారిలోని శివాజీ విగ్రహం వద్ద సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఛత్రపతి శివాజీ మహారాజ్ ధైర్య సాహసాలను స్ఫూర్తిగా తీసుకొని మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో శివాజీ ఫౌండేషన్ అధ్యక్షులు తిండేరు హనుమంతరావు, హిందూ వాహిని ఆర్ఎస్ఎస్ భజరంగ్‌దళ్ కార్యకర్తలు బాల్‌రాజ్ యాదవ్, ఓబుల్ కుమార్‌రెడ్డి, రాపోలు సాయికుమార్, సోమ శ్రీనివాస్, కొత్తపల్లి రమేష్, కులకర్ణి, శ్రీనివాస్, అరవింద్, నీలకంఠ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి చౌరస్తాలో..

మల్కాజిగిరి: మల్కాజిగిరి చౌరస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాంబాబు, వెంకటేష్, రామక్రిష్ణ, సునీల్ యాదవ్, నాగరాజు, వినోద్ యాదవ్, వేణు యాదవ్, శ్రీకాంత్, శ్రీరామ్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

నాచారం ఎర్రకుంటలో..

మల్లాపూర్: ఛత్రపతి శివాజీ జయంతిని నాచారం ఎర్రకుంటలో ఎస్సీ, ఎస్టీ శివాజీ యువ జన సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివాజీ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో శివకుమార్, జంగం అశోక్‌కుమార్, అనిల్, గద్ద సురేందర్, నాగరాజు, నర్సింగ్‌రావు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

కుషాయిగూడ యువమోర్చా ఆధ్వర్యంలో..

కుషాయిగూడ: హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని సోమవారం కుషాయిగూడలో యువమోర్చా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ జిల్లా యువమోర్చా అధ్యక్షుడు చల్ల ప్రభాకర్, నాదం, వెంకులు, సహదేవ్‌గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, పవన్‌కుమార్, బ్రహ్మాచారి, దయానంద్, యాదయ్య, సుధాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌బీకాలనీలో..

మీర్‌పేట్-హెచ్‌బీకాలనీ డివిజన్, ఇందిరానగర్ చౌరస్తాలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మునుగంటి రాంప్రదీప్ ముఖ్య అతిథిగా హాజరై నివాళులర్పించారు. కార్యక్రమంలో గోపాల్‌చారి, పవన్, సాయి, మణికంఠ, మహేష్ పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి

బోడుప్పల్: ఛత్రపతి శివాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. చెంగిచర్లలో ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేటి యువత శివాజీని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయన హిందూ సమాజం కోసం చేసిన సేవలను కొనియాడారు. కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, సంఘం ప్రతినిధులు గణేష్, పండు, బాల్‌రాజ్, బింగి యోగేష్‌యాదవ్ పాల్గొన్నారు.


నాచారం ఎర్రకుంటలో శివాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యువకులు


హెచ్‌బీకాలనీలో నివాళులర్పిస్తున్న మునుగంటి రాంప్రదీప్ తదితరులు


ఇందిరానగర్‌లో వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితకిషోర్


మల్కాజిగిరి చౌరస్తాలో నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

బాలాజీ ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ



అల్వాల్: అల్వాల్‌లోని శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నూతన ధ్వజస్తంభం పున: ప్రతిష్ఠ వైభవంగా ముగిసింది. సోమవారం చివరిరోజు విజయ సారథి ఆధ్వర్యంలో హోమం, నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమంతో పాటు పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ రాజాగోపాల్ సైంచార్, కార్యనిర్వాహణాధికారి మఠం వీరేశం, మాజీ కార్యనిర్వాహణాధికారి నరేందర్, దాతలు మూగ మధుసూదన్, మాధవి, మశస్విని, తేజస్వని, రాంమోహన్, శ్రీనవాస్, దేవేంద్రనాథ్, జేఏసీ నాయకులు సురేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

హనుమాన్‌పేట్ సంక్షేమ సంఘం నూతన కమిటీ

గౌతంనగర్: హనుమాన్‌పేట్ సంక్షేమ సంఘం మేనేజింగ్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు ఎం.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా చి.కృష్ణారావు, కార్యదర్శి ఎంపి.దయాకర్, జాయిట్ కార్యదర్శిగా మహ్మద్ ఇక్బాల్, కోశాధికారిగా ఎస్‌వీ రమణ నియమితులయ్యారు. సభ్యులుగా ఎం.నాగేశ్వరావు, కే.కృష్ణమోహన్, పి.కళ్యాణ్, ఎస్.శేఖర్‌తో పాటు సలహాదారులుగా ఎ.వీరాస్వామి, ఏసీవీ నరసింహారావు నియమితులయ్యారు.

పౌర హక్కుల నేతపై దాడి


రెవెన్యూ అధికారులు తిరిగి ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

కుషాయిగూడ: ప్రభుత్వ స్థలంలో అక్రమంగా చేపడుతున్న నిర్మాణాన్ని అడ్డుకున్న పౌరహక్కుల నేత, న్యాయవాదిపై దాడికి పాల్పడ్డ ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. మీర్‌పేట్-హెచ్‌బీకాలనీ డివిజన్, నవోదయనగర్, సర్వే నంబరు-24లో ఉన్న 60 గజాల స్థలంలో 2018లో ఇది ప్రభుత్వ స్థలమంటూ అధికారులు బోర్డు ఏర్పాటు చేశారు. ఆదివారం కాలనీకి చెందిన కొంతమంది స్థలంలో ఉన్న ప్రభుత్వ బోర్డును తొలగించి నిర్మాణం చేసేందుకు పనులు మొదలుపెట్టారు. దీనిని గమనించిన స్థానిక పౌరహక్కుల సంఘం నగర కమిటీ ఉపాధ్యక్షుడు, న్యాయవాది తాళ్లపల్లి లక్ష్మణ్ వారిని అడ్డుకున్నారు. దీంతో తుడుం నర్సింగరావు, కొడుకు శ్రావణ్, సుగుణమ్మలు అతడిపై దాడికి పాల్పడ్డారు. బాధితులు కుషాయిగూడ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై పోలీసులను వివరణ కోరగా ఫిర్యాదు స్వీకరించి కోర్టు అనుమతి కోసం పంపినట్లు పేర్కొన్నారు. విషయం తెలిసిన రెవెన్యూ అధికారులు సోమవారం ఘటన స్థలాన్ని సందర్శించి తిరిగి ప్రభుత్వ స్థలమంటూ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా న్యాయవాది లక్ష్మణ్‌పై దాడిని సికింద్రాబాద్ బార్ అసోసియేషన్ ప్రతినిధులు ఖండించారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపాలని వినతి


కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్

మల్లాపూర్: మల్లాపూర్, నాచారం నుంచి హబ్సిగూడ చౌరస్తా వెళ్లే వారికి ఐఐసిటి క్వార్టర్స్ రాగానే భారీగా ట్రాఫిక్ జామ్ అవుతోందని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్‌కి జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ వినతి పత్రం అందజేశారు. రోడ్డుకు అడ్డుగా ఉన్న బిల్డింగ్‌ని తొలగిస్తే అక్కడా వాహనాలు సాఫీగా వెళ్లిపోతాయన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే సమస్యను పరిష్కరించాలని సూచించారన్నారు.

ఉప్పల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లుగా వెంకట్‌రెడ్డి, సూర్యనాయక్

ఉప్పల్: ఉప్పల్ ట్రాఫిక్-1 వెంకట్‌రెడ్డి, ఉప్పల్ ట్రాఫిక్-2 సూర్యానాయక్ ఉప్పల్‌కు బదిలీపై రానున్నారు. ఇక్కడ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన ఎస్.అశోక్ స్పెషల్ బ్రాంచికి బదిలీ అయ్యారు.

నిధులు మంజూరు చేయండి



అల్వాల్: మల్కాజిగిరి నియోజకవర్గంలోని మల్కాజిగిరి, అల్వాల్ సర్కిల్‌లు ఉన్నాయని, వాటి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం జీహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రాస్‌కు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డిలు వినతి పత్రం అందజేశారు.

• అభినందనలు



సాక్షి, సిటీబ్యూరో: అఖిల భారత 12వ జాతీయ పాఠశాలల అండర్-15 ఓపెన్ చెస్ ఛాంపియన్‌షిప్ 2024 ఏబీసీఎఫ్ నిర్వహించిన పోటీలో ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ విద్యార్థి శరణ్య 4వ స్థానం సాధించింది. ఈ సందర్భంగా బ్రదర్ జోసఫ్ వారిని అభినందించారు. ఇలాంటి మరిన్ని పోటీల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

లాంగ్ డ్రైవ్ కార్ల కేసులో 8 మంది అరెస్టు

- చర్లపల్లి జైలుకు తరలించిన పోలీసులు
- ప్రధాన నిందితుడి కోసం గాలింపు

మేడిపల్లి: మేడిపల్లిలోని లాంగ్ డ్రైవ్ కార్ల కంపెనీ ఉద్యోగులపై యాజమాన్యం దాడిచేసి గాయపరిచిన ఘటనలో ఎనిమిది మంది నిందితులను సోమవారం చర్లపల్లి జైలుకు తరలించినట్లు మేడిపల్లి పోలీసులు తెలిపారు. తమ మాట వినని ఉద్యోగులను చిత్రహింసలకు గురిచేసిన ఘటనపై ప్రజలు పెద్దఎత్తున ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేసుకొని నిందితులను జైలుకు తరలించారు. తప్పించుకుని తిరుగుతున్న ప్రధాన నిందితుడు కొప్పుల హరిదీప్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి అతడితో పాటు మరికొందరి కోసం తీవ్రంగా గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. త్వరలోనే వారిని కూడా అరెస్టు చేస్తామని మేడిపల్లి పోలీసులు తెలిపారు.

3 నుంచి పోలియో చుక్కలు



సాక్షి, మేడ్చల్ జిల్లా: వచ్చేనెల 3వ తేదీ నుంచి 6 వరకు 0-5 సంవత్సరాలలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలని మేడ్చల్- మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ వీసీ హాల్‌లో ఏర్పాటు చేసిన జిల్లా టాస్క్‌ఫోర్స్ సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చేనెల 3న బూత్‌స్థాయిలో పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. 4 నుంచి 6 వరకు ఇంటింటికీ వెళ్లి ఆశా వర్కర్లు పోలియో చుక్కలు వేస్తారన్నారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. హైరిస్క్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. హైరిస్క్ ప్రాంతాలైన మురికివాడలు, సంచార జాతులు, ఇటుక బట్టీలు, నిర్మాణ స్థలాల్లో నివసిస్తున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ పోలియో బూత్‌లను ఏర్పాటు చేయాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రఘునాథ స్వామి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సరస్వతి, శిశు సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి, వైద్యాధికారులు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రయాణికురాలి పుస్తెల తాడు అపహరణ

ఉప్పల్: ఆర్టీసీ బస్‌లో ప్రయాణికురాలి మెడలోంచి పుస్తెల తాడును గుర్తుతెలియని వ్యక్తులు అపహరించిన ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నార్కట్‌పల్లికి చెందిన రాములమ్మ(55) ఎల్బీనగర్ నుంచి ఉప్పల్‌కి ఆర్టీసీ బస్‌లో వస్తుండగా మెడలో ఉన్న రెండు తులాల పుస్తెల తాడును గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకొని పారిపోయారు. ఉప్పల్‌లో బస్ దిగి చూసుకొని ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

లిక్కర్ మార్ట్‌ను తొలగించాలంటూ మహిళల ఆందోళన


బోడుప్పల్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న మహిళలు

బోడుప్పల్: సిద్ధార్థ స్కూల్ ఎదురుగా ఏర్పాటు చేసిన శ్రీసింధూర వైన్స్ లిక్కర్ మార్ట్‌ను అక్కడి నుంచి తొలగించాలని కోరుతూ సోమవారం బోడుప్పల్ నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట మహిళలు ఆందోళన చేపట్టారు. పీర్జాదిగూడ బీఆర్ఎస్ అధ్యక్షుడు దర్గ దయాకర్‌రెడ్డి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు కమిషనర్ బయటకు వచ్చి తమకు న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ జనావాసాల మధ్య లిక్కర్ మార్ట్ ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు కలుగజేస్తున్నారన్నారు. వెంటనే అక్కడి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేదంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. అనంతరం కమిషనర్ రామలింగం శ్రీసింధూర వైన్స్ లిక్కర్ మార్ట్‌ను సందర్శించారు. అనుమతి లేకుండా నిర్మించిన షెడ్‌ను తొలగిస్తామని, రెండు రోజుల సమయం కావాలని మహిళలను కోరారు. దీంతో మహిళలు ఆందోళన విరమించి అక్కడ నుంచి వెళ్లిపోయారు.

15వ డివిజన్‌లో సమస్యలు పరిష్కరించాలంటూ వినతి

బోడుప్పల్: 15వ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీఆర్ఎస్ డివిజన్ ఇన్‌చార్జి సిగురు రేణుక రవికుమార్ సోమవారం మేయర్, కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నాలుగు నెలల క్రితం మల్లారెడ్డి మంత్రి హోదాలో 15వ డివిజన్‌లో రూ.6 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారన్నారు. వాటిలో కొన్ని పనులు ఇప్పటికీ ప్రారంభం కాలేదన్నారు. బొల్లిగూడ చౌరస్తా నుంచి జలమండలి కార్యాలయం రోడ్డు, బొల్లిగూడ హనుమాన్ దేవాలయం నుంచి టెలిఫోన్ కాలనీ వినాయక మండపం రోడ్డు పనులు ప్రారంభం కాలేదన్నారు. డివిజన్‌లోని కొన్ని కాలనీల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే కాలనీల్లో కుక్కల బెడద తీవ్రంగా ఉందని, కమిషనర్ రామలింగం, మేయర్ బుచ్చిరెడ్డి స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఆమె కోరారు. కాలనీల ప్రతినిధులు శంకర్, ప్రభాకర్‌రెడ్డి, అంజయ్య, ఆరోగ్య మేరి, గుత్తి శంకర్ పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో 5 బంగారు పతకాలు


జాతీయస్థాయి కరాటే పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులు

కుషాయిగూడ: కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన నాల్గవ జాతీయస్థాయి కరాటే పోటీల్లో కుషాయిగూడ, చర్లపల్లికి చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. రుద్రమాదేవి షోటోఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో చర్లపల్లికి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఐదు బంగారు పతకాలు సాధించారని కరాటే మాస్టర్ బుడిగె రవికుమార్‌గౌడ్ తెలిపారు. శ్రీకాంత్‌గౌడ్, నిశాంత్, ధనుష్, అద్విక్‌రెడ్డి, భార్గవ్ బంగారు పతకాలు సాధించగా, బ్రాహ్మిని, గాయత్రి, గౌతమ్, కుశాల్, అభిరామ్ వెండి పతకాలు, రుద్రాక్ష, లోహిత్, వేదాన్ష్ కాంస్య పతకాలు సాధించినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ ప్రతినిధులు రవి, లక్ష్మీ సామ్రాజ్యం, విక్టరీ షోటోఖాన్ కరాటే ఇండియా చీఫ్ రంగు మల్లికార్జున్‌గౌడ్, సీనియర్ కరాటే మాస్టర్ బాబురావు, శివకోటి విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు.

డీపీఎస్‌కు మూడు ప్రతిష్టాత్మక అవార్డులు


సమావేశంలో అవార్డుల వివరాలను వెల్లడిస్తున్న ప్రిన్సిపల్ సునీతారావు

మల్లాపూర్: నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ కరిక్యులమ్‌కు ప్రతిష్టాత్మక మూడు అవార్డులు వచ్చాయని డీపీఎస్ సీనియర్ ప్రిన్సిపల్ సునీతారావు తెలిపారు. నాచారం డీపీఎస్‌లో అవార్డులు వచ్చిన సందర్భంగా సోమవారం విద్యార్థులను పాఠశాల యాజమన్యం అభినందించింది. ఈ సందర్భంగా సునీతారావు మాట్లాడుతూ.. ఈనెల 15వ తేదీన కేంబ్రిడ్జ్ స్కూల్ కాంక్లేవ్, సౌత్ ఏషియా అవార్డు వేడుకల్లో నాచారం డీపీఎస్ స్కూల్‌కు ది ఇన్నోవేటివ్ టీచింగ్ ఎక్సలెన్స్ అవార్డు, బెస్ట్ కేంబ్రిడ్జ్ స్కూల్ ఫర్ ఎర్లీ ఇయర్స్ ఎడ్యుకేషన్, ద ఔట్ స్టాండింగ్ అచీవ్‌మెంట్ అవార్డు సౌత్ ఆసియా అనే మూడు ప్రతిష్టాత్మక అవార్డులు లభించాయన్నారు. బంగారు భవిష్యత్ కోసం విద్యార్థులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ విజయంలో ప్రతి ఉపాధ్యాయుడి పాత్ర ఉందన్నారు. కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపల్ శాంతి ఆంథోనీ, శివానినథన్, యమిని హిమబిందు, అకాడమిక్ కో ఆర్డినేటర్ సునీల్ తివారీ, థామస్, సెలిన్ లాజరస్, ప్రశాంత్, జోషి తదితరులు పాల్గొన్నారు.